క్లుప్తంగా

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజాసంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్, బేగంపేట, తలారివానిపల్లె, వడ్లూర్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మన్, శ్రీనివాస్‌గుప్తా, అయిల పాపయ్య, కనగండ్ల తిరుపతి, నర్సింగారావు, సంజీవరెడ్డి, మధు, సరిత, శ్రీనివాస్‌రావు, శేఖర్‌బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా సదర్ ఖాజీ కార్యాలయం ప్రారంభం



సదర్ ఖాజీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రతినిధులు

సిద్దిపేటజోన్: సిద్దిపేట జిల్లా ఆవిర్భావ నేపథ్యంలో మొదటి సారిగా సిద్దిపేట జిల్లా సదర్ ఖాజీ నియామకం జరిగింది. ఈ క్రమంలో బుధవారం స్థానిక బారహిమామ్ చౌరస్తాలో జిల్లా సదర్ ఖాజీ కార్యాలయాన్ని మాజీ ఉర్దూ బోర్డ్ డైరెక్టర్ కలిముర్ రహమాన్ ప్రారంభించారు. ముస్లిం సమాజానికి చెందిన వివాహాలను జరిపించి వారికి అధికారికంగా సర్టిఫికెట్లు ఇవ్వడానికి సదర్ ఖాజీ కార్యాలయం ఏర్పాటు చేశారు. జిల్లా సదర్ తొలి ఖాజీగా ప్రభుత్వం ఇటీవల జహీరోద్దీన్‌ను నియమించిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఆర్థికసాయం



నర్సింలు కుటుంబానికి సాయం అందిస్తున్న నాయకులు

మర్కూక్(గజ్వేల్): మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మన్నె లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండుగౌడ్ బుధవారం లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందించారు. అలాగే మర్కూక్‌కు చెందిన డ్రైవర్ నర్సింలు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈదేవిధంగా యూనియన్ తరఫున నర్సింలు కుటుంబానికి లక్ష రూపాయలు సాయం అందించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సుధాకర్, కరుణాకర్, కనకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా..



సాయం అందిస్తున్న నాయకులు

మర్కూక్(గజ్వేల్): మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. చారిది పేద కుటుంబం కావడంతో గ్రామ సర్పంచ్ భాగ్యభిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు సహకారంతో గ్రామ యువ నాయకులు తలాకొంత డబ్బులను జమ చేసి బుధవారం రూ.50వేల నగదు, బియ్యం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి, గణేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి చేయూత

హుస్నాబాద్: హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కన్నవేణి దిగంబర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా ఏసీపీ సతీశ్, సీఐ కిరణ్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ ఎస్సైలు శ్రీధర్, వివేక్, నరేందర్‌రెడ్డి, సర్కిల్ పరిధిలోని కానిస్టేబుళ్లు, సిద్దిపేట హోంగార్డ్ ఆఫీస్ ఇన్‌చార్జ్ కానిస్టేబుల్ ప్రవీణ్, హుస్నాబాద్ సర్కిల్ హోంగార్డ్‌ల తరఫున మృతుడి కుటుంబానికి రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు.

సృజనాత్మకతను వెలికితీయడానికి దోహదం

- టీఎల్ఎం మేళాను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఆకట్టుకున్న బోధన పరికరాలు



వర్గల్(గజ్వేల్): శాకారం మేళాలో ఎగ్జిబిట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

వర్గల్(గజ్వేల్): బోధనాభ్యసన సామగ్రి ద్వారా విద్యాబోధనతో విద్యార్థుల్లో సృజనాత్మకత, జ్ఞాపకశక్తి పెంపొందుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండలం శాకారంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల టీఎల్ఎం మేళాకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయుల ఎగ్జిబిట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల్లో జ్ఞాన వికాసం పెంపొందింపజేసేందుకు ‘మన ఊరు–మన బడి’, తొలిమెట్టు తదితర కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, జెడ్పీటీసీ బాలమల్లుయాదవ్, ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి, తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంఈఓ సునీత, నోడల్ అధికారి వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రయోజనం

సిద్దిపేటరూరల్: ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మేళాతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనమని ఎంపీపీ శ్రీదేవి రామచందర్ అన్నారు. బుధవారం చింతమడక ప్రభుత్వ పాఠశాలలో మేళా నిర్వహించారు. సీఎం కేసీఆర్ స్వగ్రామంలో మేళా ఏర్పాటు సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మయ్య, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు మండల స్థాయి టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ (టీఎంఎల్) మేళా బుధవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంఈఓ దేశిరెడ్డి ప్రారంభించగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా పరికరాలను మేళాలో ప్రదర్శించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ.. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. టీఎంఎల్ మేళా నిర్వహించడంతో ఉపాధ్యాయుల్లో పోటీతత్వం పెరగడంతో పాటు విద్యార్థుల్లో బోధనపై ఆసక్తి నెలకొంటుందని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ప్రదర్శనలను మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తిలకించి ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో తొలిమెట్టు నోడల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, ఏఎంసీ చైర్మన్ సారయ్య, మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, యాదగిరి, ప్రణీంద్ర ప్రసాద్, మనీశ్‌కుమార్, పార్థసారధి, హరికృష్ణ, జయపాల్ యాదవ్, రాములు, కనకయ్య, ప్రసాద్‌రెడ్డి, వెంకట నర్సారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ లింగాల నిర్మల మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసే ఇలాంటి ప్రక్రియలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ఎంఈఓ పావని, సర్పంచ్ ద్యావనపెల్లి మంజుల, నోడల్ అధికారి శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి భాస్కర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నంగునూరు(సిద్దిపేట): ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు



సిద్దిపేటరూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

మంత్రి హరీశ్‌రావుకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సిద్దిపేటజోన్: ఆర్థిక, వైద్యారోగ్యా శాఖ మంత్రి హరీశ్‌రావును బుధవారం సిద్దిపేట, మెదక్ జిల్లాల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

గజ్వేల్‌రూరల్: మంత్రి హరీశ్‌రావును బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతిశ్యామ్‌మనోహర్‌తో పాటు మండల పరిధిలోని ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెల్లె కృష్ణాగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపీటీసీలు గొడుగు జ్యోతిస్వామి, దమ్మని రాజేశ్వరికృష్ణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తా

మద్దూరు(హుస్నాబాద్): మండల పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని మండల వైద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రజిత అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్యా సేవలందిస్తామన్నారు. ప్రధానంగా ప్రజల సహకారంతో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో ఎస్‌సీడీ కిట్లు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రజితను వైద్య సిబ్బంది అభినందించారు.

బోధనోపకరణాలతోనే పాఠ్యాంశాలు సులువు

దుబ్బాక: ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వినియోగిస్తూ పాఠ్యాంశాలు బోధిస్తే విద్యార్థులకు క్లిష్ట అంశాలు సైతం సులువుగా అర్థమవుతాయని జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్, మండల విద్యాధికారి నర్సవ్వ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మొత్తం 28 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఒక్కో ఉపాధ్యాయుడు 4 బోధనోపకరణాలను ప్రదర్శించారు. టీఎల్ఎమ్ మేళాలో తెలుగులో ప్రథమ బహుమతి అప్పాయపల్లి ప్రాథమిక పాఠశాల, ఆంగ్లంలో నర్సంపల్లి పాఠశాల మొదటి స్థానం నిలిచిందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు తదితరులున్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి టీఎల్ఎం మేళాలు ఎంతో దోహదం చేస్తాయని ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మిలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి అన్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి మేళా (టీచింగ్ లెర్నింగ్ మేళా) కార్యక్రమాన్ని బుధవారం వారు ప్రారంభించారు. చదువుల తల్లి సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉమ్మడి మండల పరిధిలోని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా సామగ్రిని వారు పరిశీలించడమే కాకుండా బోధనా తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లక్ష్మీనగర్ గ్రామ పంచాయతీ మధిర గ్రామం ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని శృతి చేసిన ఝాన్సీరాణి ఏకపాత్రాభినయానికి మంత్రముగ్ధులైన జెడ్పీటీసీ లక్ష్మిలింగం, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణలు రూ.వెయ్యి చొప్పున నగదు పురస్కారాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ జోగు ప్రభుదాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రాజు, మిరుదొడ్డి, మోతె సర్పంచ్‌లు రాములు, శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజిరెడ్డి, హెచ్ఎంలు పాల్గొన్నారు.



దుబ్బాక: ప్రశంస పత్రాలు అందిస్తున్న జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్, తదితరులు



మిరుదొడ్డి(దుబ్బాక): బోధనా సామగ్రిని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

సంస్కృతీసంప్రదాయాల ప్రతిబింబమే పండగలు

హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: మనం జరుపుకునే పండగలు సంస్కృతీసంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో బుధవారం సంక్రాంతి పండగ సంబరాల్లో భాగంగా భోగి పండ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ.. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించడం ద్వారా పిల్లల్లో నర దృష్టి తొలిగి మంచి జరుగుతుందని తెలిపారు. పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో పండగల విశిష్టతలను గుర్తిస్తారన్నారు. అనంతరం భోగి పండ్ల ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలను దీవించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్ కోమటి స్వర్ణలత, పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, కరెస్పాండెంట్ రాధాసురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పిల్లలను దీవిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చేర్యాల(సిద్దిపేట): పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతామని పట్టణ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్ అన్నారు. బుధవారం వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ లత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని అందించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, బాలింతులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారం అందిస్తున్న కౌన్సిలర్ సతీశ్

కాడెడ్ల బండితో పత్తి అమ్మకానికి..

వెనకటి రోజులను గుర్తు చేసిన రైతు

గజ్వేల్: ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి మార్కెట్‌కు తేవాలంటే ట్రాక్టర్ లేదా ఆటో వాడటం సహజంగా చూస్తుంటాం. కానీ ఓ రైతు ఎనుకటి రోజులను గుర్తు చేస్తూ తను పండించిన పత్తి అమ్ముకోవడానికి కాడెడ్ల సాయంతో బండి కట్టుకొని మార్కెట్‌కు వచ్చాడు. మండలంలోని జాలిగామ గ్రామానికి చెందిన ఈ రైతు ఎనిమిది క్వింటాళ్ల పత్తిని తీసుకొని ఇలా గజ్వేల్ మార్కెట్‌కు వచ్చి.. ఎలక్ట్రానిక్ కాంటాపై తూకం వేయించి అమ్ముకొని వెళ్లాడు. ఈ సందర్భంలో ఆ రైతును మార్కెట్‌లో ఉన్న వారంతా ఆశ్చర్యంగా గమనించడం కనిపించింది.



ఎడ్ల బండిపై తెచ్చిన పత్తిని తూకం వేయిస్తున్న రైతు

ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



మందుల కిట్లను అందిస్తున్న సర్పంచ్ కరుణాకర్



మంగోల్‌లో మందులను అందజేస్తున్న సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి

కొండపాక(గజ్వేల్): ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ, సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి పేర్కొన్నారు. కొండపాక మండలంలోని బందారం, కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో దీర్ఘకాలిక వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం మంజూరు చేసిన మందుల కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యుల సూచనల మేరకు మందులను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత, ఆత్మకమిటీ డైరెక్టరు లగిశెట్టి కనకయ్య, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని కిష్టంపేట గ్రామంలో సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు బుధవారం ఎన్‌సీడీ మందుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవితం కోసం అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ ఉన్నవారు క్రమం తప్పకుండా నియమం ప్రకారం మందులు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఆశవర్కర్ లీల, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని కడవేర్గు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా విద్యుత్ అధికారి కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విషయంపై విద్యుత్ అధికారి స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు పోనుగంటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సీసీరోడ్డు పనులకు భూమిపూజ

హుస్నాబాద్: పట్టణంలోని 12వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ గ్రాంట్ కింద మంజూరైన రూ.20లక్షల నిధులతో చేపట్టే సీసీరోడ్డు, మురికి కాల్వల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణలు పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ గూళ్ల రాజు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వార్డుప్రజలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు విద్యుత్ నూతన పోల్‌ల మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్) పండరీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పటేల్‌పుర, అంబేద్కర్‌నగర్, సంజీవయ్యనగర్, సాజీద్‌పుర, పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

దుబ్బాకరూరల్: మండలంలోని హబ్షీపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ, బీజేపీ నాయకుడు పుట్ట వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి సాయం అందజేస్తానని ధైర్యం ఇచ్చారు.

రైతులకు ఊతంగా కస్టమర్ హైరింగ్ సెంటర్

వర్గల్(గజ్వేల్): వ్యవసాయ ఉపకరణాలతో కూడిన ‘కస్టమర్ హైరింగ్ సెంటర్’ రైతులకు ఊతంగా నిలుస్తుందని వర్గల్ ఎంపీపీ లతారమేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం వర్గల్ మండలం నెంటూరు కస్టమర్ హైరింగ్ సెంటర్‌కు నూతన ట్రాక్టర్ ప్రారంభోత్సవం అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండల రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎం యాదగిరి మాట్లాడుతూ.. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటైన నెంటూరు కేంద్రానికి ట్రాక్టర్‌తోపాటు, రోటవేటర్, ప్యాడీబేలర్ (గడ్డిమోపు కట్టే యంత్రం) అందుబాటులోకి వచ్చాయని, రైతులు అద్దె ప్రాతిపదికన వీటిని వినియోగించుకోవాలని కోరారు. అద్దెకు యంత్రాలు అవసరమైతే 9100044594 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల రైతు కో–ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రంగారెడ్డి, ఎంపీటీసీ శ్యామలషాదుల్లాగౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, సీసీలు పాల్గొన్నారు.



సీహెచ్‌సీలో ట్రాక్టర్ ప్రారంభోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

దుబ్బాక: విద్యార్థులు కష్టపడి చదివితేనే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని గజ్వేల్ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లిష్ గ్రామర్, వివిధ అంశాలపై మెళకువలు నేర్పించారు. విద్యార్థులకు యూనిఫామ్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంగ్లిష్, గణితంలో మెళకువలు పాటిస్తే అంశాలను సులభంగా అర్థం చేసుకోవచ్చన్నారు. 10వ తరగతి పరీక్షలు రాబోతున్న నేపథ్యంలో ప్రతీ ఒక విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, హెచ్ఎం చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రాధ, తదితరులున్నారు.



విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, తదితరులు

నిరుపేదల సేవలోనే సంతృప్తి

చేర్యాల(సిద్దిపేట): నిరుపేదలకు సేవ చేయడం ద్వారా నిజమైన సంతృప్తి కలుగుతుందని సముద్రాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యుడు సముద్రాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మనోచేతన మానసిక దివ్యాంగుల పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ ఏర్పాటు చేసేందుకు సముద్రాల చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.20వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దుర్గ, సాయిశ్రీహస్, మనోచేతన స్కూల్ ఫౌండర్ చుక్క వెంకటేశం, ఉపాధ్యాయులు రమాదేవి, భాగయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

అంత్యక్రియలకు సాయం

దుబ్బాక: రాయపోల్ మండలం బేగంపేట గ్రామానికి చెందిన తునికి ఎల్లయ్య బుధవారం మృతి చెందాడు. ఎల్లయ్యది నిరుపేద కుటుంబం కావడంతో ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ మంద ప్రవీణ్ మృతుడి కుటుంబానికి రూ.5వేలు అందించారు.



సాయం అందిస్తున్న సర్పంచ్, తదితరులు

నేడు ఎమ్మార్సీలో మేళా

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రమైన కొండపాకలోని ఎమ్మార్సీలో గురువారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ మేళాను నిర్వహిస్తున్నామని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచడానికి పరికరాలు దోహదపడతాయన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మంతెన బాలయ్య భార్య కమల ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి ఏబీఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు బాలకిషన్, స్వామి, రామస్వామి తదితరులు ఉన్నారు.